కుమార నీతి రత్నావళి

7

[illegible]

కుమార నీతి రత్నావళి

12



శ్రీ కుమారనీతిరత్నావళి.

KUMARA NEETHI RATHNAVALI.

A desideratum supplied
for youths in general to train them
to become good, healthy, loyal and useful citizens

BY

I. Parthasarathi Chetty
Auther of "Sathya Vijayam" &c. &c.

NELLORE
PRINTED AT THE ARYAN PRESS

1909

PRICE Rs. 0--1--

కుమారనీతిరత్నావళి

PREFACE.

27th November 1909.

NELLORE.

The first part of 'Kumára sathakam' published some months ago, having been recognised as the best suited for infants in the Primary classes, a second part of it for Secondary classes entitled "**Kumara Neethi Rathnavali,**" is now published with anticipation of the same kind of indulgent reception now so readily and widely accorded to the first part.

Most of the verses are fully illustrated with apt similes from nature so that the morals contained in them may be well impressed on the minds of the young readers.

Many verses are included which speak very disparagingly of mis-directed charity, caste distinction, orthodoxy, sectarian animosities conceited Priesthood, and the like which are pre-eminently responsible for the present social degeneration of the country and of which the fiery patriot on the platform is quite oblivious in his perorations for a larger share in the administration of the country.

This booklet contains also stray verses tending to chill the fire of false patriotism in our youths, to make their hearts glow with an unbiassed love for every thing great, whether foreign or native, and to kindle in them a spirit of devotion to God and of loyalty to the Sovereign.

Hygienic principles have not been left out of sight.

In short this booklet is an humble attempt to train the young to become good, healthy, loyal and useful citizens.

The verses are arranged under their respective headings.

I. Parthasarathy Chetty.

శ్రీరస్తు.

కుమారనీతిరత్నావళి.

కందములు.

శ్రీకరుఁడు, సర్వాలోకవ । శీకరుఁ, డాద్యుఁడు, దయార్ద్రచేతస్కుఁడు, సు
శ్లోకుఁడు, దేవుఁడిచ్చుత । నీకాయువు ధీశరీరనియతిఁ; గుమారా. 1

-* జననీ జనకులు. *-

నినునవమాసంబులు గడు । పుననిడి, కని, పాలొసంగి, పాలుపారెడి ప్రీ
తిని, హత్తి పెంచి సాఁకిన । జననిని మది నెప్పుడు మఱవఁ జనదు; కుమారా. 2

నినుబడసి, యన్నవస్త్రము । లనునిత్యమొసంగి, వత్సలతనారసి, వి
ద్యనుగఱపి, పెంచి సాఁకిన, । జనకుని మది నెప్పుడు మఱవఁజనదు; కుమారా. 3

నినుబడయ నెన్ని వ్రతములు । పొనరించిరో, యెన్ని కష్టముల పాలైరో
నినుబడసి పెంచు, జననీ । జనకుల ఋణమీఁగలేవు జగతిఁ; గుమారా.

తలిదండ్రులకెనయౌదురె । చెలులాప్తులు బంధుజనులు క్షితిపై? రసవ
త్ఫలశాకాదులఁ గుడిచినఁ । గలుగునె యన్నంబుదిన్న కరణి? కుమారా. 5

హితులను సఖులను బాంధవ । తతులను బడయంగవచ్చుఁ దత్సంపదచేఁ,
క్షితిఁ గాంచునేని మాతా । పితలనుబడయంగఁ గలవె ప్రీతిఁ! గుమారా. 6

జననీజనకులు కంటికిఁ । గనఁబడు దైవములు, వారిఁ గనునపుడు భ
క్తినిశుశ్రూషాపూర్వకముఁ । దనుపుము, సకలార్థసిద్ధి దనరుఁ : గుమారా. 7

—* గురువు. *—

తలిదండ్రులరీతిఁ, గడు । వెలసెడు సంప్రీతి నీకు విద్యాబుద్ధుల్
గలుగఁగ నేర్పెడు నొజ్జలఁ । దలఁపుము సద్భక్తి సంతతంబుఁ; గుమారా. 8

—* దైవము. *—

నీవు వసించెడి గృహముల్ । గావించిన శిల్పి పగిదిఁ గనఁబడు జగముల్
తావ సృజించినవాఁడే । దేవుం డాతని స్మరింపు దినముఁ; గుమారా. 9

తరణిసుధాంశులు వెలుఁగఁగ, । శరదము లుఁగురియ, నదులు జలనిధిఁ జేరన్,
ధర పండ, నీజగంబున్ । విరచించిన దేవుఁ దలఁచి వేఁడు; కుమారా. 10

వనమున మొలిచెడి పచ్చికఁ । దిని, నీరున్ ద్రావి, పసులు తీయని పాలన్
మనకిచ్చుచున్నవాహా! । ఘనతరము దైవసృష్టి గాదె! కుమారా. 11

అరయుఁ, వటబీజ మెంతో, । బహువడి దానను జనించి పైపైనై
పెఱుఁగుతరు వెంతో, ఆహా! । కరమబ్రము దైవసృష్టి గాదె! కుమారా. 12

తిననన్నంబును, మఱి త్రా । గను నీరున్, బండ నిరవుఁ, గల్పించిన దే
వుని యప్రమేయమహిమన్, । మనమునఁ గీర్తింపు, రేపు మాపుఁ; గుమారా. 13

తల్లిదండ్రి గురువు దైవముఁ । దలఁపని యాబాలిశుండు దారుణగతినో
పలుకులితజనుఁడై వృథ । పాలుపడి రెంటికిని గాక పొలియుఁ; గుమారా. 14

—* విద్య. *—

చిననాఁడె విద్య నేర్చినఁ । బెనుపడు, లేఁతన్నఁ బట్టు వడదడి పిదపన్,
పిను, చాయ క్రొత్తవలువకుఁ । బనుపడుగతిఁ బాఁతకోట్లు పట్టుఁ? గుమారా. 15

ఉన్న పదార్థముఁ గానఁడు । క్రన్నన నిజవిహితపథముఁ గానఁడు, కట్టా
కన్నులు గలిగియుఁ జదువని । యన్నరుఁ, డంధుండు గాఁడె యరయఁడు? కుమారా. 16

చదివినఁ, బ్రజ్ఞావైభవ । మొదవున్, నిఖిలార్థమైక దృష్టియుఁ బొదలున్,
సదసద్వివేక మొదవున్, । జదువున కిలఁ గలదె యొకటిసాటి? కుమారా. 17

దొరకదు దొంగకుఁ, జిక్కదు । ధరణీపతి, కెరియుదగ్నిఁ, దడియదు నీటన్
బరికింప, ద్రవ్యమిదియే । ధరవిద్యకుసాటిచెప్పఁ దగునె? కుమారా. 18

లోపల వెలుపలఁ దమముల । బాపును, రేఁబవలు వెలుఁగు, వాత్యాహతిచే
రూపాఱదెపుడు, విద్యా । దీపము, తద్దీప్తిఁగలుగఁదివురు; కుమారా. 19

వినయంబుఁ దార్చు, నాగవ । మొనగూర్చు, ధనంబుఁ జేర్చు, నొగిధర్మపథం
బునఁ దేర్చు, సుఖముఁ గూర్చున్ । ఘనవిద్యకసాధ్యమొకటి గలదె! కుమారా. 20

కనకమణిభూషాదులు । ధనమున్నన్ గలుగు, ధనమువలఁగినఁ దొలఁగున్
దనువున్నఁదనకవిద్యా । ఘనభూషయలంకరించుఁ గాదె? కుమారా. 21

నేరిచినవిద్యనొరులకు । నేరుప, నదితేటగిల్లి నెగడున్ గద, ప్రా
సీరనుదోఁడుకొలందికిఁ । జేరుపఁ గ్రొన్నీరు తేఱిచెలమఁ; గుమారా. 22

గురుశిక్షితుఁడై నెగడిన । వరవిద్యాయుతునకు వచ్చువన్నెకునెంతైన్,
ధరసానఁదీరికద, భూ । వరమౌళులకెక్కురత్నపఙ్క్తి; కుమారా. 23

కులరూపయౌవనాదులు । గలిగియు, భాసిలఁడువిద్యగఱవనిమనుజుం,
డిలమోదుగుపువుచాడ్కిని । నలరియుఁ బూజ్యతకురానియట్లు; కుమారా. 24

ఎవఁడైననేమి? చదివిన । స్తవనీయతకెక్కు, శుకముచారూక్తులనా
ల్లవలీలనేర్చి కాదే । యవగీర్ణతకెక్కెఁబక్షులందుఁ? గుమారా. 25

తగుశిక్షలేకబాలుఁడు । నెగడఁడునయసరణి, నెండనెఱపియువడ్లన్
బగులొప్పఁదంచినఁగాక । యగునోరము తినుటకర్హమగునే? గుమారా 26

దొరతనముకంటెఁ బాండితి । వరమును మిా, విను ... ఁదుస్వరాష్ట్రమునఁ దా
దొరయును, బండితుఁడెందును । నరకీకృతగౌరవాప్తి నొప్పుఁ; గుమారా. 27

భువనమువిసికిఁ జంద్రుఁడు, । భువనమతివలకుక్షిస్త్రీ, భూస్థలికెల్లన్
భువనము ధారుణికుఁడు, । భువనమెల్లరకు విద్య; యద్దు కుమారా. 28

తనయునికంటెన్ మిత్రుఁడు, । తనరోగముకంటెఁ బొరిపువు, దైవముకంటెన్
ఘనబలము, విద్యకంటెన్ । దనకెదురుబంధుఁడు లేఁడు ధాత్రిఁ; గుమారా. 29

శ్రుతమిల, లాఁకులపశువగు । పడిముడియున్, బుస్తకస్థవిద్యయు సిరి
వన్నెఁదు పరుల కొదవవు, నీచేతసేయవిఁయుంపఁగఁడెఁగు మెప్పుదుఁ; గుమారా. 30

చదివియుఁ, బరీక్షదప్పిన । ముదిమిని యజ్ఞానవశుఁడు, మాటికిఁ బడియే
కదనానఁ వాటికి నప్పుడు । లేచి చరించెడు బలిమి హెచ్చు; కుమారా. 31

—* కుమారుఁడు. *—

పలువురు మూర్ఖులకంటెన్ । విలసద్గుణుఁ డొక్కసుతుఁడె వెలసినఁ జాలున్:
బలుచుక్కలున్న, వెన్నెల । గలదే యొకచంద్రుఁడున్న కరణిఁ; గుమారా. 32

విలసద్వివేకసంపద । వెలసిన సుతుఁ డన్వయంబు వినుతికిఁ దెచ్చున్,
ఫులయజము పరిమళంబునఁ । గలతరులఁ దావినించు కరణిఁ; గుమారా. 33

రవివలనఁ బవలు వెల్గున్, । దొవచెరి చేవెలుఁగు రేయి, సుతత్పరత్వము చే
భువనములు వెలుఁగు, వరగుణుఁ । డవు సుతు చేవెలుఁగు నన్వయంబు; కుమారా. 34

అనయగుణాధముఁ డొక్కఁడు । జనియించి కులంబుఁ జెఱుచు, పాలోత్కరఘు
క్షణమున వనించుక పాడమిన । యనలము వనమును దహించునట్లు; కుమారా. 35

—* స్నేహము. *—

మనుజాని గుణములు చక్కఁగఁ । గనుఁగొని సఖ్యంబుఁ బిదపఁ గావింపుము మీ;
కనకము వలెనే యిత్తడి । గనఁ బమునోరపెట్టుకున్నఁ గరము; కుమారా. 36

లలిం బ్రియము పలుకకుండిన । నలుగురిలో దూషణము మదిని నలుకక హితమే
పలుకం గులబోధించెను । కలవరియే పరమహితుండు నీకుం; గుమారా. 37

ఇల మోసంబున నొందఱు । మెలంగెదు వారలు యొత్తింగి మెలంగంగవలయున్,
జలమయము లైనపడియలం । గలలోతు నెఱింగి దాంటుకరణిం; గుమారా. 38

పరిం బథ్యము నప్రియమును వగవాక్యముం జెప్పువారు నడివిను వారల్
జగతిన్ దుర్లభు లెప్పుడుం । దగు తిక్తపు యౌషధంబుల్ గుమారా. 39

వెగటై హితోక్తియును । న్నగపడు, నది వెన్క వహితమై మదికెక్కున్
అగదము మును కటువైనను । దను సౌఖ్యంబిచ్చి తెగులు నంత; గుమారా. 40

కలిమిగలవాండు చేసిన । చెలులున్ గలరే! తలంపం, జెడుకాలమునన్
లలిసీమ పాదవు వారలె । చెలులాప్తులు బంధుజనులు క్షితిని; గుమారా. 41

చెలిమి కిమారిము ధంగము గలిగింపము, చంద్రసూర్యసుమ లెక్కడి? యా
త్పల జలదకౌరు లెక్కడి? । తెలియ వెలెన్ని యత మైత్రి తెఱంగుం? గుమారా. 42

వెలందులతో నీవొంటిగ । మెలంగకు, మఱివారితోడ మేలం జెప్పుదుగా
జెలువుగ నీకపవాదము । గలుగుటయే గాక, కీడు గలుగుం; గుమారా. 43

గానకళానిపుణులైనను । మానితభరతాగమాభిమతలైనను, రో
చానల డాయకు, మగ్గము । మానప్రాణములుం జెడును మహినిం; గుమారా. 44

ఇల సంసర్గము వలనన్ । గలుగు గుణాగుణము, లలరుంగలయిక దడపల్
తల కెక్కుట, శవమంటిన । యలరులు దూష్యంబు లగుట యరయుం; గుమారా. 45

ధరశస్త్రపాణులను, ని । ర్ఝరముల, నఖశృంగయుక్త జంతుచయంబున్,
ద్విరసనముల, దుర్జనముల, । వెరపతి నైనమ్మ, కెగ్గు వేమం: గుమారా. 46

—* గుణము *—

కులములు మానవకృతములు, । కులభేదము వెల్లవృత్తి గుణసూచకముల్,
కులహైన్యగౌరవంబులం । దలంపక గుణమే గ్రహింపం దగును; గుమారా. 47

ధరణీసురులను మునులను । బరులనుగని, తొలఁగి పోయి పదపడుము, నీలోఁ
గరఁగుమిధరాదులేకద । పరఁగున్ బరులందు? సమతఁబడయుము; కుమారా. 48

ఎవఁడైననేమి! బ్రాహ్మణుఁడే । యవుఁగాక! కృతాధ్వరుండె యవుఁగాక! ఆగ,
త్ర్యవనీయధర్మమడిగిన, । దవుదవ్వుల వాని బాయఁదగును; కుమారా. 49

తొలుతన్ బనువడుమున్గుణ । ములఁబక్కనడంపఁగా నీమును బాలఁదు భా
షిలఁదు నయాధ్యత, సస్యము । కలుపూడ్చినఁగాని వృద్ధిఁగనదు; కుమారా. 50

ఎవఁడైననేమి? మనుజుఁడు । స్తవనీయుఁడు గుణుఁడైన, ధనువున వంశో
ద్భవమయ్యు, నిర్గుణుండై । యవసరమునకాదవఁగలఁడె! యనుఁగుఁ గుమారా. 51

అగతిగుణులెట్టులున్నన్ । దగ, గ్రామ్యులు, కంటకాహితత్వమైపురదన్
బొగడెదురా సదయగునే । దఁగివిన్ దాల్చెదయగాదె తలఁపఁ గుమారా. 52

ఎట్టిగుణిసైని మెచ్చఁడు । కట్టిఁడి, అవశ్యాత్రపతీకగంధాన్వితమై
పట్టిడియయ్యున్ సెంపఁగి కట్టా! యళిమూపితంబుగాదే; కుమారా. 53

విత్తులగుణుఁడెట్టులున్నన్ । మువరీక్షన్ జేసి తత్త్వబోధిల మన్నా!
యూవలంబయ్యున్ రత్నం । బుపగతవిఖ్యాతియయ్యె మన్నిక్; కుమారా. 54

పరుషములపలుకఁడెప్పన్ । సరసాలాపములువిందుసేయు నతి, వలుకన్
బూరెపడువారిఁగొట్టెదు! । దరికేర్పబాటించి, మాటఁదలఁచి! కుమారా. 55

అలఁతికిదోషయుతంబై । వలఁతిగుణమున్న దాని వలదనకుము, ఏ
ద్దలనెన్నఁడోటిదని బాలుపంబూడ్చు మురుటియాన్నా పృథమి? కుమారా. 56

ధరణిన్ మహనీయనెక్కలకిఁ । బారయుటదుర్లభము, చెరుట మొగ్గులుధాన్యా,
గిరిమీఁదికెక్కఁదగునే, । దారిపడన్ బట్టదిక్కు ద్రుక్కటయఁ; కుమారా. 57

సేవయుగుణుఁగాకలాఁతిని । కనిమనుజుఁడు చక్కనదవఁగలఁడె? యవ్వం
బుమకాక పొందికను కల్గివిరళవా మెట్టుదిద్దుకొనును? కుమారా. 58

విత్తము పోయిన, దానిని । గొత్తగఁ బుట్టింపఁగలవు ; గుణయుక్తంబౌ
వృత్తము పోయిన, దానిని । మెత్తెఱఁగునఁ బడయఁజాల వీవు; కుమారా. 59

జూదంబాడకు, మతిమ । ద్యాదులరుచిగొనకు, వీనియలవున విద్యా
మేదురధీఘనులెందఱొ । మూదలఁ బెంపాఱి చెడిరి మును ; కుమారా. 60

మతివర్ధనములగు నీతులు । వదలక పఠియింప ఫలము వర్ధనసేయున్
గుదిరినగరిటకుఁ దెలియునె । సదమలసూపాన్న రుచులచాడ్పు? కుమారా. 61

అనుభవహీనుఁడు, లాఁతులు । గనుకష్టము లెఱుఁగఁగలఁడె ? కామపునొప్పుల్
జనయిత్రు లెఱుఁగుదురుగా । కనుభూతములగునె వంధ్యకవి ? కుమారా. 62

సరసులుగాక, రసజ్ఞత । నారయ నెఱుఁగఁగఁగలరె? చెంతనుండియు నంథ
శ్చరము లెఱుఁగునె కమలో । త్కరమధుమాధురిని? నరులుగాక; కుమారా. 63

జ్ఞానవిహీనుఁడు విద్యా । హీనుం డైననుగుణైకధీయుతుఁడగునే?
పీనుఁగు నలంకరించినఁ । బ్రాణము చేఁబడఁగఁ గివడుకువయ్యెనె? కుమారా. 64

ఒకరీతి నుతిని మతి । బ్రకరము లుంచినను తెలుఁగఁబడ దవితో త్రైక?
వికసించు నుదక్కఁగఁ । బ్రకటితమగు వాగ్విశేషశక్తిఁ; కుమారా. 65

ధనవిద్యాబలములు, దు । ర్జనులకు మదవాదబాధ జనపీడలకా,
ఘనులకవి దానధన । జ్జనరక్షలకనుదలఁప జగతిఁ; కుమారా. 66

—* సజ్జనుఁడు. *—

పరదోషము గ్రహింపరు, । పరములు తమకున్న, వాని పొమకి వివేక
స్ఫురణమున దిద్దుకొందురు । ధరణిన్ సజ్జనులు సతతిఁ దలఁక; కుమారా. 67

కలిమిగలిగినఁ దిరదఁకువ । నొలఁగుదురిల సుజనులెంతొ, మృదుమధురిమయౌ
క్ఫలభరితములై తరువులు । విలసన్నమ్రతవహించు విధినిఁ ; కుమారా. 68

కానిపిత్తరివినాశము । రానీ పైపైరిపక్వరుపక, తనదర్ణ
బోనీమానముఁ బ్రాణము । నూన్నతవాక్యంబువిడఁడుసూరి : కుమారా. 69

పరదారల మాతృసమముగఁ । బరవస్తువు ఘోరవిషము పగిదిగ, భూతో
త్కరమెల్లఁ దనవలెగా । నరపెడువాఁడే మహాత్ముఁడనఁబడుఁ గుమారా. 70

తనుపొందుశత్రుఁడైనన్ । గనుగొనుమనురాగమున సాధు, కొడుఁగొట్టఁటచేఁ
దనునఱుకుమనుజు పైఁడం । వనభూజము నుప్పుడన్న తావిఁ గుమారా. 71

ఇమ్మహిఁ బెట్టుకొలఁది యే । పడిన్ప్రతిఫలమొందు పాదిలు, స్వర్గము నాటమున్
బడివిత్తిదల్లుఁగునె? యది । కమువంతింతెకును హెచ్చుఁగాదు : కుమారా. 72

విలసత్స్వభావమునుఁ గు । ఫలుపడుఁ గాకవాని క్రౌర్యంబడఁచున్,
తొలఁగుఁ గదరా దిరోఁ చెము । కలిపినఁ, బుత్రా యోగ్యతలు పొందుఁ : కుమారా. 73

ఖలులోకకొందలు సద్గుణ । విలసనమునిందింప, నతఁడు నిందఁ ద్యజునే ?
యలఁతిగఁ జీకులు కొచిన । విలసత్తైల దీపశిఖ విలువఁదె ? కుమారా. 74

మదిఘనులు పక్వరమణీయము । గన, చిన్నతనాననిడిన క్వపిసప్పల కై
యొదిగియమృతోపమాంబు । ప్రసన్నమైచను నారికేళము ప్రజకుఁ : కుమారా. 75

స్ఫురదహివిషముఁ ద్రావియుఁ । నరుఁ డొగ్గ బ్రతికినను బ్రతుకు, నయము గలువాడున్
బరిణయము సేసి బ్రతుకుట । దురుపడి ఘటియించుపశు వానిఁ : కుమారా. 76

—* దుర్గుణుఁడు. *—

ఇల ఫణికి పంట గూర్చుడు । ఖలుఁ డడి మొల్లనుఁ, బాము కాటు కుమ్మదుల్
గలవెన్ని యేవిగానీ, । ఖలభావమునున్నఁ గ్రియలు గలవె ! కుమారా. 77

తలఁచునది యొండు, చేయుఁ, । విలసనతలి యొక్కరీతి, వెడఁగున కెన్నన్
దలఁపొకటి, మాటయొక్కటి, । పలుకుట మఱియొకటి కపటపరుఁడు : కుమారా. 78

పలికింతకుటోపము । కలిగియుఁ గుత్సితుఁడు మూర్ఖుఁ డగునే? 79
పులితోలుఁ గప్పినంత నె । పులి యగునే గార్దభంబు పుడమిని? కుమారా.

పెడఁ గొంత హితము నేరుపఁ । బడినను, దనతోఁటి గుణముఁ బాయఁడు; పాదుల్
బడఁ దేనెఁ బోసి పెంచిన, । విడుచునె తన చేఁదు కొంత వేము? కుమారా. 80

గిరులంత లేసి దాఁకిన । శరనిధు లెనయున్నఁ గాంచ నేరఁడు దుష్టుం
డొరుల నియెడ యణుమాత్రంబుల । నరయును బెనుగొండలట్లు; లక్ష్యగుఁ గుమారా. 81

కుమతిన్ జేరిచి విద్యా । సమ చితుఁ జేసినను విడఁడు సహజోద్ధతిఁ దా,
దమలికిన్ జాలిచి పెంచిన । విమతాహి విషంబు దేల విడుచుఁ; గుమారా. 82

నర మృగ్ధంబు దివ్యా । పర భావముఁ జెయ్యి వాని వర్జింపఁ దగున్,
స్ఫారమునుదుమణి యుత దర్వీకరమున్ గని భీతిఁ దలఁగుకరణిఁ; గుమారా. 83

అలఁతులని ఖలులఁ బలువురఁ । దిలకింపక పేక్ష జేసి తెచ్చుకొగీడ
వ్వెలఁ జ్ఞానచయము దయ గజ్జాల । వలనన్ గలభములు గట్టఁబడవె! కుమారా. 84

పతితుని దగ్గఱ జేసిన । మతిమంతుని యశము పెరుగును, మంజుల గంధా
న్వితచందనంబు లేకువా । ప్రతి వినసౌరభముఁ బాయు పగిదిఁ; గుమారా. 85

విగతాంతంబులు మనుజుఁడు । తెగజదివిన ఫలమె? యట్టి ధీరత పత్రిం
పఁగవలె, వటు గాఁ పండిన, । జగతిన్ దా వంచకుఁడుగఁ జనును; గుమారా. 86

విమలమతి గాని మానవు । సమధిక శాస్త్రములు దేర్పఁ జాలవు, గ్రుడ్డిన్
సముచిత దృక్కులఁ జేయునె । యమలాదర్శనము లెన్నియైనఁ? గుమారా. 87

కృతిమధముఁడు మతిమతిచుక్, । కృత మెఱుఁగును మధ్యముండు, కృతమందకయే
హితముత్తముండొనర్చును, । కృతమందియుఁ గుమతి సేయఁ గీడుఁ; గుమారా. 88

కులధన విద్యా సంపద । గలవారిన్ జూచి ఖలులు గాఢత రేర్ష్యన్
గులుకుట సహజ, మిల మద । కలములఁ గని శునకములు మొఱుఁగుఁ గాదె; కుమారా. 89

వయసువిధిఁగాక మూర్ఖుఁడు । సరసోక్తిగాఁ జెప్పఁబడెడు, చల్లనినీళ్లన్
బోరియుంచఁ గట్టె తనవంకరబాయునె? వహ్నివలనఁగాక; కుమారా। 90

చలువగుపాలం బెన్నఁడుఁ; । గలిపినచో దాని దినముఁ గలువుదువాపైఁ ;
దొలిపాల్కఁ బాఁదు దొంగిలి । ఖలుఁడగు తనవృత్తిగాఁగఁ గనఁడె? కుమారా. 91

ధర గలరెవ్వారైనన్ । బరపీడ దొలంగిమనుట భాగ్యంబు, ఘనుల్
చిరకాలమున్న ఫలమే! । వరుసెల్లదరోసి తిట్టవలదు; కుమారా. 92

జ్ఞానంబు దక్క బదుములకు । మానవులకు నెల్లక్రియలు మహిఁ దుల్యములై
తానఁబడు, నింత యెగత । జ్ఞానుండు ద్విపాదపశువుగాఁడె? కుమారా. 93

—* కోపము. *—

కోపము తాపముఁ జేయుచుఁ, । బాపము మూరంపుఁ బసిఁ దారిచినిచ్చున్
దాపమునఁ ద్రోయుఁ, గావునఁ । గోపము వలదది నికృష్టగుణము; కుమారా॥ 94

తిట్టినఁ, దిట్టకయుండిన । బుట్టదు కలహంబు ; విద్యావృద్ధకలవిడినన్
జెట్టుగనుండున్న బుధకులు । వెట్టనిచో నుండు బెట్టుపేర్మి? కుమారా। 95

అలిగినను బుధులు చల్లని । పలుకుల శాంతింతురప్పుడె; పాల్పొంగిన నో
జలమున్ని చల్లనంట నె । కలఁగక యణఁగి యట్టెయుండుఁగాదె; కుమారా। 96

కరుణాంత్యపోక్తి తన్నే । నుడివిన, ఉడుగక ఖలుండు నూల్కొనుకున్
వడిరేఁగుఁ; గ్రాఁగునూనియఁ । బడనీర్పోయఁగఁ ఉండుఁ బ్రబలి; కుమారా। 97

—* భూతదయ. *—

వినుజాయమానము మదిలో । వననెదుకడ, యటులనీవు పరుల నరయుం గా
దనరెడి పనిలోవారలు?। కనుకన్ నీవనెనె వయలఁగనుము; కుమారా॥ 98

ఘనతఁ బ్రాయంబులఁ గలిగిన। పెనుగాయమ్ములార్పవచ్చు, బెడిదపు మదులన్
దనివిడ మనమున నేర్పడు। వ్రణమార్పఁగవలను పడదు వసుధఁ; కుమారా। 99

అతి సర్వభూతదయకున్। బ్రతివాక్యాచరణమునకు నీడగు వినుత
వ్రత మెందు లేదు, కావున। సతతము ననుష్ఠింపు దీనిఁ జక్కఁగఁ; కుమారా॥ 100

దేవేంద్రపదము రానీ, । భావజ్ఞుఁ డమాయ రంభ పైకొనఁ బడనీ,
గావింపకు పరహింసనము, । నీ వెప్పుడు భూతదయను నెరపు; కుమారా। 101

నాతరణమ్ము మూలమునని । పోతుల ప్రాణంబుఁ దీయబోకు, కటా! యా
రీతిన్ మనలను బంపిన । నేతయు నప్పైఁ దుమీపదయుందు ; కుమారా॥ 102

సవనమ్ముల యజ్ఞమునఁ బ్రాణుల । భువి నెవ్వఁ జంపఁడలఁచు పుణ్యంబునకున్ :
దివిరి దుష్కృతక్రియమిథ్యాకృతి । వనరశదయమును గలవె యవనిఁ? కుమారా। 103

ఎదిరిపలుం నీగానర్పిన, । సదయప్రియమావహిల్లు నితరుల కొసఁగి నీ
హృదయింపకు మెన్నఁటికిన్, । ఇదియే ధర్మైకమార్గమెందుఁ; కుమారా॥ 104

పరికింప నెన్న తృణాదులయు । ధర, సద్భృదిత్రుదిలతరము, తవతాపమునన్
కరఁగుఁ గద వెన్న, సద్భృది । కరఁగును పరతాపమునకుఁ గరము; కుమారా। 105

పరపీడనమును మనియుఁ । బరహితకరణంబు పుణ్యపథమనియును వసుం
ధరఁ బెఱుఁగు మఖిలశాస్త్ర । సారాంశంబిదియె తలఁపఁ; కుమారా॥ 106

—* పశ్చాత్తాపము. *—

పొరపడి యుగ్రమోహాకలితుఁ । డై పిమ్మట, గడువగ దివాని నెఱఁ దేర్పఁగనీ
పరవశమియ్య యనుతాపముఁ । బొరయనిమానవుఁడు పశువు వుపమిఁ; కుమారా॥ 107

—* మితము. *—

మితిహితకరమది మీఱిన । వతిహాని ఘటిల్లుఁ, గొలఁదిదవన్నముఁ దినినన్
ధృతముసుఁదము వాపోజ్యమె । యతిరిక్తంబైన హాని కగును; కుమారా। 108

వచ్చుపడి రయిజీఁగి, తప్పక । వెచ్చించిన విచ్చ కాఁదు విత్తేశుఁడగున్,
హెచ్చుగ వ్యయ మొనరించిన । విద్యకు పాల్పడును విత్తవిభుఁడుఁ; గుమారా! 109

—* తృప్తి. *—

ధనికులఁగని సంపదలే । దని యెవ్వఁడుఁ జింతపడకు, మనవిని నీకం
టెను లేమిఁ గలఁగువారలఁ । గని, తృప్తివహించి, బ్రతుకుగాంచు; కుమారా! 110

ఇలఁ బేదవడియు మదిలోఁ । గలఁకువలేకున్నవాఁడె కడుసుఖి, ద్రవ్యా
ధులఁ గాంచి విభవ మొందెడు । కలవాఁడు గనునే మనస్సుఖంబుఁ? గుమారా! 111

తనకొలఁది యెంతో యంతే । మనుజుం డాసింపఁదగును, మతిఁగోరిన న
ప్పాటి? పక్కఁటి జలధి ముంచినఁ । బన్నెఁడు కాకెట్లు హెచ్చు పట్టుఁ? గుమారా! 112

—* వినయము. *—

బలహీనుఁడయ్యు వినయము । గలిగినచో నరుఁడు పెంపుగాంచును, జైపై
దల్గొవి పాటెము వలదకుఁ । దల్లవరిచి ప్రబ్బ బ్రతుకుఁదవే? కుమారా! 113

బలవంతుఁడయ్యు వినయము । గలుగని నరుఁడు కీడు గాంచును, నిట్రన్
నిలుచు పెనుమ్రాఁకు కట్టని । బలవయమున వాద్లిరాలు సరికిఁ; కుమారా! 114

—* ఉద్యోగము. *—

పని యొనరింపక దైవం । బును చేసెదు వరుఁడు ఫలముఁ బొందునె? యదియున్
గని విత్తి తగిన కృషి చే । యని చోఁ బోల మొలుచునందు? నను(?)గుఁ గుమారా॥ 115

దైవోపపత్తి తనకున్ । గావలెనని వేచి చేసి, కార్యోద్యమమున్
గావింపకూరకలవాఁడు । వావిరిఁ జెడు ఫలముగనకతమునఁ; గుమారా! 116

ఇల దైవపౌరుషంబులఁ । దులగా ధరుంచుఁ డొంచి తోడరివర్తానిక్కన్
దొలఁగక కృతకార్యుండై । ఫలమును దాననుభవించి బ్రతుకుఁ; గుమారా॥ 117

పౌరుషము దైవంబును । నేరిమిఁ దోడ్పడినఁ గాని, యెందుద్యతి యగు
నేర్పర, దెవుఁడొంటి చక్రము । చే రథమొంటిగ సాగు కీర్తిని? కుమారా। 118

ఫలమగుట, కాయయగుటయుఁ । దలఁపంగ దైవికంబు, ధీరుఁడు దానిన్
దెలిసి యొందఁడయత్నము డాఁ । ఇలఁ బరమార్థంబు తెలిసిన సరణిఁ; కుమారా 119

జతనమునఁ గార్యమగునని । మితిమీఱెడు తెలివిమానదు మేకొన దెప్పుడున్;
హితపౌరుషంబు నయ్యెన్ । క్షితిధృత్తై మెత్తఁగలవు చెప్పి? కుమారా॥ 120

—* ధనము. *—

కలవాఁడు కులీనుఁ, డందము।గలవాఁడు, త్రాతయుఁడు, లోకగణనీయుండు, ధీ
గలవాఁడు, ధన్యుఁ, డార్యుఁడు, ।కలిమిని గలుగని గుణాలి గలదే? కుమారా। 121

ధనమున్నఁ జెలులు బాంధవ జనములె గాకెల్లరాప్తజనములె భువిలో,
ధనహీనుని డాయరెవ్వరు। ధనమూలము సకలజగము, తలఁపఁ; కుమారా॥ 122

ధనమున ధర్మము చేయుము, ధనమున సత్కీర్తులు దలకూడు ధరన్,
ధనమున సద్వినియోగా।స్పదివి విహామున్ బరముఁ గల్గఁ జేయుఁ; కుమారా। 123

ధనము ఖలశ్రీవంటిది।యతనయగిలిన్ బడయుతెవ్వాడది యపుడే తమై
తనరిననుమూల ముట్టఁగఁ।బొనరించున్ వంశహాని మొంగు; కుమారా। 124

సిరియున్న వస్తురెల్లరు,।సిరిచెడ రారెవరుఁ; గంటె చీమలు దినఁ జ
క్కెరయున్న మూఁగు, లేమిన్।బరిగొను నే యొక్కతొంటిగఁ గిఁ? కుమారా॥ 125

—* జీవనము *—

తలిదండ్రులు గడియించిన । కలిమి కినాశంబొకర్డు కలిగినఁ గలుగున్,
దలఁపున నతివతుకతకున్।యలవున నార్జించి బ్రతుకుమనిన; కుమారా। 126

మా తాతతండ్రులెంతో । యాతతధీగాత్రవృత్తులని మడిగరో
పేరుఁదవు గాక, ఖ్యాతిగ । నీతిగఁ గష్టించి బ్రతుకు నేఁడు; కుమారా। 127

ధరణీసురులాదవగానివి । గరువము పడకీవు, దేహకష్టంబునఁ నో
వరబుద్ధిబలిమినో మను । సారిదిగ, విచ్చంత్రవృత్తిఁ జొరకు; కుమారా 128

ఇల వైశ్యజీవనంబుల । కులవృత్తిగఁ దలఁచి పూనుకోకుము, కరవృ
త్యులహీన దీన వంగ్యా । దులకది చెల్లినను లేదు దోసఁగు; కుమారా। 129

స్త్రీయాదిదుష్టవృత్తులఁ । జేయక జీవనము, నీతిచే నేరనియుక్
జేయుము, చావదు దోషం । చేయదియును నిన్నుఁ జేరదయెపుడుఁ ; కుమారా। 130

కరచరణాదులు బుద్ధిగ । బరమేశ్వరుఁడిచ్చెనీకుఁ బాటువడంగా,
వారులపయిం బడి బ్రతుకక । పరువుగ నీయంత నీవు బ్రతుకుము; కుమారా। 131

ఇల బరువు మోయుటాదిగఁ । గల పెన్నో బ్రతుకు విధులు గాని, లసద్ధ
బలమున జీవించుటయే । తెలియఁగఁ గడుమంచి బ్రతుకు తెఱఁగు; కుమారా। 132

ధరఁ గృషి వాణిజ్యాదులుఁ । గరవిద్యలు పెక్కులుండఁ, గానక నీవా
క్కూరిసేవ బ్రతుకఁ బూనుట । కరము విహీన ప్రవృత్తి గాదె? కుమారా। 133

కలదన్యతగా దజీవన । మిల, దానగ వేవవేల యూసరానున్నన్
వలదన్నఁటికయ్యది, రో । తలఁదులుమను హీనవృత్తి విధము; కుమారా। 134

—* దాతృత్వము *—

తన బ్రదిమినయిఁదుసరకుని । ధనముగ గడియింపఁదగును, దనమృతినేఁ జే
యని శాసనపాత్రలకుగ । ధనమీఁదగుఁ బాలుకింపఁదగును; కుమారా। 135

ధనికుండిదుటో కరుణకృప । పనిగాదు కలంపు, లేమి బాముల బడుచుగ
దనకున్నకొలఁది యిచ్చుట । మనుజుఁడు పొ దానశాలి మహిని; కుమారా। 136

అనయముఁ గలిఁ బడయు ధనమున | దీనప్రజలకుఁ బంచిపెట్టినఫలమే!
స్వనయమవధంబునఁ గూర్చిన | తృణమునఁ దృణమిమ్ము చే, మేలుదెచ్చుఁ; గుమారా! 137

ధనమున్నకొలఁదిరనుభవ | మును దానముఁ జేయుము, మట్టు పొనరింపనిచో
ధనపూర్ణతటాకము వి | చ్చినవరదువున ధనము రిత్తచెందుఁ; గుమారా! 138

తనిదీరననుభవింపుము, | ఘనముగ సత్పాత్రులకును గలిగినకొలఁదిన్,
ఘనవాతలు లిరదీపిక | యనువున సిరియొవ్వ జేమియగునా! కుమారా! 139

లివగొఉల కిడక దాఁచిన | ధనము వృథా చెడును; మఱవదారిని నీళ్లన్
జనసీక, చేలకీకయ, | నిలిచిన; జెలువరియ సెట్టానిలచుఁ? గుమారా. 140

తానుంగుడువక దీనుల | కీనొల్లక ధనముఁ గూర్చు హీనుఁడు, చూడన్
జేనిఁ గట్టిన బొమ్మయ | కాని తదర్థంబు గాఁడుగదర; కుమారా. 141

ధర విప్రుఁ డనియు విప్రో | త్తరుఁ డనియును నన్నమిడదు తటిగాంచకుమీ,
వరియింపఁగ వాఁకలి యొ | ల్లరకున్ సమమగు చుమదిఁ దలంపు; కుమారా! 142

ఘనసంతర్పణము వి వెస | ధనికులసామర్థ్యలభ్యతఁ దనుపుటకంటెన్
దనవిగ నంబలి గ్రుడ్డికిఁ | గొనటిఁ బోయంగవలె దెటూరెక్కుఁ? గుమారా! 143

కుడుపిడ, వాఁకొనవాఁదరి | కడుఁ బ్రీతి భుజించి తృప్తిఁగనుఁ; గడుపారన్
గుడిచినవానికిఁ బెట్టిన, | నాదరికిఁ దెచ్చుఁగద వేగ నొసుఁ; గుమారా! 144

దారిద్ర్యగ్రస్తులకన్నము | ధారుణి నిడఁ దలఁచుఁగాక, ధనవంతులకున్
జేరిమ్మునిచ్చినవమృతము, | వారిధి పైవానగురియు పగిదిఁ; గుమారా! 145

ధరణిన్ శాస్త్రపాత్రతఁ | బరికించి యొసంగు టుచితపద్ధతి, యదియే
పరయుఁగ దానసమాహిత | పరమార్గము, దానివిడువవలదు; కుమారా! 146

మునుకేకి చంద్రుఁ డింద్రుం | డని వెస నీకిచ్చకంబు లాడెడువారిన్
విశవలదు, స్వార్థపరులా | జనములు ధనదర్పహారణచణులు; కుమారా! 147

తెలఁదాత్త సిద్ధపడియును । మలవడు నిజదానగుణము, మాటికి నిత్యం
బుద్ధిగ్రద్ధ ఘటిగియుం నెపుడే । దలఁగునె గంధంపుఁజెక్క తావిఁ! కుమారా॥ 148

మెచ్చునటు లెప్పుడుఁ బెట్టకు, । హెచ్చుగ నీకొలఁది మించి యిడ కెవ్వరికిన్,
ఇచ్చితినని చెప్పకు, మది । హెచ్చిల్లక మిచ్చియీవి నీవు; కుమారా॥ 149

—* కాలము *—

దినదినము మనయాయువు ఘనరయమున దఱుఁగుఁ గానఁ గాలంబు వృథా
చననీక చేయవలసిన । పనులను నపుడపుడె చేయవలయుఁ; కుమారా॥ 150

అనుకొనిన తఱికిఁ సరిగాఁ । బనిబూనక యున్నఁ గార్యభంగంబగు; వే
చిన తఱికి వాన లేమిని । చెనయుఁగదా సస్యములకు నెగ్గు; కుమారా॥ 151

సమయోచితవృత్తిన్ మే । లమరును లేకున్న సౌఖ్యమబ్బదు, చలికా
లమునన్ వలిపంబులు గ్రీష్మమునన్ దుప్పటులు హితమె మనకుఁ? కుమారా. 152

పూర్వటివలె నేఁడుండదు, । రన్నన దినదినముఁ గ్రొత్తగాఁ బలుమార్పుల్
వచ్చుఁగవచ్చును, గాలో । త్పన్నస్థితు లెఱిఁగి నడువు ధాత్రిఁ; కుమారా॥ 153

గతకాలదేశహితసం । గతులిప్పుడు కొన్ని యింపుగావ, దివిజమే;
హితమగునె యిపుడు మనకూ । స్థితగతి సన్యాసంబు తొంటికీతిఁ? కుమారా॥ 154

—* సుఖదుఃఖములు. *—

కొన్నాళ్లు దుఃఖమావలఁ । గొన్నాళ్లు సుఖంబు లింతకొటికి సహజో
త్పన్నములై చనుఁ, జీఁకటి । వెన్నెలలా వచ్చురీతి, వినుము; కుమారా॥ 155

ఇడుములు గుడిచిన పెంగం । బడు సుఖమా పిమ్మట; నెండ బడలిన పిదపన్
గడువాయి నించుఁగాదే । వడదేరిచి నీడ శీతవారి; కుమారా॥ 156

సిలుగులఁ బడియును ధీరుఁడు।గలఁగక కర్తవ్యమును భరించు; ఘనమకరతిమిం
గిలగోత్రగర్భమయ్యును।దొలఁగునె గాంభీర్యమబ్ధితోనేఁకి? కుమారా। 157

అలమండు కష్టసుఖంబులఁ।గలఁగును గడునుబ్బు, వికృతిఁ గనుఁ డొందఁడు ; వా
నలనిండి యెండ నెండను।గోల, నంబుధి యొక్కరీతిఁగ నుండుఁ ; కుమారా। 158

—* బుద్ధిబలము *—

ధర నల్పబలుఁడు వెరవరి । హరికరులన్ బట్టుఁ, గొట్టు నద్రుల, బంధిన్
ద్వారవదు పెద్దులేకయ, । పరికింపఁగ బుద్ధిబలమె బలము ; కుమారా॥ 159

తనుబలముకంటె నరయఁగ । ఘనము సుమీ బుద్ధిబలంబు, కాలువ దాఁటన్
దనుశక్తి లేని మనుజుఁడు।వనధి దాఁటుఁగద నౌకవలనఁ ; కుమారా। 160

—* పరోపకారము. *—

తనపొట్టకొఱకు బ్రతికెను।మనుజుఁడు మనఁ పీన్గుమువ్వె, మహివారలకుఁ గా
మనువాఁడు చచ్చియును దా।వినుతిన్ మృతజీవిగాఁగ వెలయుఁ; కుమారా। 161

వెలయఁగఁ బరోపకారము।సలుపని నరుఁడున్ననేమి, చచ్చిననేమి, ధరా
స్థలి రాలు బండలుండవె?। ఫలమేయొక్కరికి వానివలనఁ? కుమారా। 162

కరమీవి, శ్రుతులు శ్రవణములు,।నిరవుగ దేహము పరోపకృతి భూషితమై
పరఁగును, కంకణకుండల।పరగంధాదులను గాదు వసుధఁ కుమారా॥ 163

బడలియు సజ్జనులు పకృతి।విడువరు, చెట్లెండకోర్చి వృష్టిన్ బడియున్
గడునాశ్రితులకుఁ బంధఁగ।విడిదిన్ దినఁబండ్లనొసఁగు విధము; కుమారా॥ 164

—* ఐకమత్యము. *—

బలము సుమీ యైకమత్యము, । కలయిక విడి మనుజులుంట కడు బలహీనం,
బిలనొక్క కట్టె విఱుపఁగ । సులభంబటు మోపు విఱుప సులువె? కుమారా॥ 165

వలుగురుగుమిగొనియెంతటి। కలసమునే జేయఁగలరు; క్రిములయ్యుఁ జెదల్
కలయికఁ బెట్టినపుట్టలఁ। దిలకింపమె గుట్టలట్లు దినముఁ; గుమారా 166

అలఁతులెయయ్యుఁ బెక్కురు। గలసిన, సంఘంబు కార్య గర్యత కెక్కున్.
సెలలుఁ వాఁగులు వంకలు। గలసిక దా పాఱు నేఱు గాఁగఁ; గుమారా 167

—*ఈర్ష్య.*—

ధరనీర్ష్యాళుల చిత్తవి। కారులగుణోత్కరము డోఁచదొకయింతయుఁ జ
క్కెరతీపి పైత్యరోగా। తురునకు రుచియింపనట్టులో విరి; కుమారా॥ 168

* ఆరోగ్యము. *

ధారుణిభాగ్యముకంటెను। నారోగ్యము లెస్స, నిత్యదైశ్వర్యములన్
దేరియు రోగి సుఖించునె!। యారోగ్యా ఫల్యందు గాక; యనఁగుఁ గుమారా॥ 169

మలమను దినంబు వెడలక। నిలచిన, నెగులొందునాడలు; నీగృహమట్టే
లరిశుద్ధి సేయకుండిన, । బలు వ్యాసులకునిక్క యగుచుఁ బరఁగుఁ; గుమారా। 170

మలమూత్రమ్ముల శల్య। మూతుల రక్తశిరోజములను బుస్తెల నుమిత్రన్
జలములవిడువక, దానన్। గలుమంబెంతయును నీకుఁ గలుగుఁ; గుమారా॥ 171

మెలకీసిన దినము స్నానమ్ముఁ, దడితోఁ భోజనము నిదురఁ, దను సంశ్రమమున్
వెడిసలుపమనుదాఁ జెందున్। వలుఁ సదారోగ్యభాగ్య పసలిఁ; గుమారా। 172

—* దేహపరిశ్రమము. *—

కాయపరిశ్రమముఁ, శా। చాయోగము దప్పకుండ, ననవరతంబున్
జేయుము, దీనను గదు నీ। కాయుర్వృద్ధియు బలంబు నగును; గుమారా। 173

మెదదునకు మేధపాదలున్,। గదుకొని వ్యాయామమునను గాయం బెదుగున్,
పదములపైద స్తనవులు పదిలపడన్ దలఁచి పాటుపదుము; కుమారా। 174

కాయపరిశ్రమ మెంతయుఁ । జేయక, మేపన్న నెపుడుఁ జింతిలఁ గ్రుయ్యం
జేయుట రోగప్రదమును । నాయుఃక్షయకరంబు నగును ; కుమారా॥ 175

ఇలఁ గలిమి కంటెఁ గాయక । బలమధికము : పెక్కురగ్గవంతులు కడు దు
ర్బలులై వశింపఁ జేదలు । బలయుతులై యొందుచున్నవారు ! కుమారా॥ 176

తెలిని ముప్పూఁటలుఁ దూర్చని, । తనువింతకదల్పకొఱిముఁ దతిశయ్యలపై
ననయమ్ముఁ బవ్వళించు మనుజుం । డనుగత బహుదీర్ఘరోగుఁ డగును ; కుమారా॥ 177

తనువున్న నెల్లసిరులను । గనుఁగొందువు, కీర్తినింపఁ గలుగుదువిలలోఁ,
దను వెపుడు రక్షణీయము, తను వాద్యము సకలధర్మతతికిఁ ; కుమారా॥ 178

ధనమొక్క పేర్చఁ దలఁగినఁ । బను పడి మనవచ్చు నంగబలమున మహిలోఁ,
దనువున బలమింకిన వో । ధనమున్నను మనుట దుఃఖతరము ; కుమారా॥ 179

తులువల చేసిమి దూరవన । బలమును వచ్చించు నరుఁడు పయిపయి రుజలన్
గలఁగి, జరరాకమున్నే । బలమఱి క్షీణించు నెతలఁ బడలి ; కుమారా॥ 180

—* మతము *—

ఇల నైఁబురాణగాథలు । గలవెన్నో, యెందు దేశకాలోచితమై
విలసద్ధితయుతమౌ । దెలఁగెడు వానిని గ్రహింపఁ జెల్లుఁ ; కుమారా॥ 181

ధర మతములెల్లఁ బరమే । శ్వర దివ్యమహాగుణానుభవదర్శకముల్
పొరివిడిలోనదిహెచ్చని । యరయక నీమతము విడకు; మనుఁగుఁ గుమారా॥ 182

హితమగునాచారిళికఁ గారమ్ము । హితమొకరికిఁ దిప్పి, యట్లే యెల్లమతంబుల్
క్షితి వారివారికితములు, । మరి నెన్నఁడు మాఱొరులమతముఁ ; కుమారా॥ 183

కలవు మతవిధులు పెక్కులు, । సలుపుము సలుపకుము వాని, సత్యాహింసా
ది లసద్గుణములవిడువకు । మిల నెందున నాఱ్యతరములివ్వి; కుమారా॥ 184

గతపక్షపాతమై జనహితమై న్యాయ్యంబయయుచితమై చెలఁగెడు వాక్య
ప్రతతికి గౌరవము తదన్యము శ్రుతికథితమయ్యేనివలదు ద్రోయుము ; కుమారా॥ 185

శైవంబో వైష్ణవంబో భావింపమతాంతరంబో పగవిడియన్యో
న్యావృతమై ప్రీతిమనుటయే దైవావేదితమతంబు ధరణిఁ ; కుమారా 186

—* స్వాభిమానము *—

కులవిద్యాధనబలములు ఖలులకుదుర్మదము పెంపుఁ గావించుఁ గదం
చిలసజ్జనులకునవియే కలిగించునుదిన్నఁదనము ఘనతఁ ; కుమారా॥ 187

కులహీనుండో, ధనహీనుండో, కలవాఁడో, లేనివాఁడో, కండువాడో, వృద్ధో,
తెలిపెడివి గాని [illegible] [illegible], యభిమానము [illegible]; కుమారా॥ 188

మనపూర్వులు సకలజ్ఞులు మనమెఱుఁగని విద్యగలదె మహిననిగర్వం
బును విడక, క్రొత్తకౌకృతి దనరారిన నేర్చుకొనుము దాని : కుమారా॥ 189

నీదేశమొ పరదేశమొ యేమైనను నేమి? గ్రాహ్యమెందేనున్నన్
గాదనక కొనుము, దానన్ బ్రోదిగ జనకానుకూలంబు పొందఁగ ; కుమారా॥ 190

మనపెద్దలు గమియించిన మనుపటి నడ మే గుణంబు భువినని మదిలో
ననుకొనక, కాలభేదముఁ గని గుణముగ్రహించి బ్రదుకఁగాంచు ; కుమారా॥ 191

—* రాజభక్తి *—

పరయుగమున దైవచింతన పరమార్థశ్రేయమగుట్లో పరఁగునన తై
ధర నైహికసుఖవృత్తికి ధరణీపతిశాసనంబుఁ దాల్పఁ ; కుమారా॥ 192

కులభేదము మతభేదముఁ దలఁపక యందఱిని సమతఁ దగఁ గనుచు ధరా
స్థలినేలెడు మన ప్రభువుకు నలరి కృతజ్ఞత మెలఁగు ; మనుఁగు కుమారా॥ 193

రావిన్నూర్లయేండ్లదనుక మనదేశము పడిన వెతలు మఱవక. మనకీ
[illegible]సమున గలిగిన సుఖములఁ గని మెలఁగుము రాజభక్తి గలిగి ; కుమారా॥ 194

ముడు, గులగౌరవమునఁ బొత్తనమందినవారు, నేఁడుతగఁబ్రబసమతన్
దనరారనేలు కొనిన్। విస్మరింపరు, వారిబోధవినకు ; కుమారా 195

కులమహిమంబరులలొచ్చుగాఁ దలఁచెదవిఁక నీవెరాజ్యతంత్రాధికతన్
వెలసినసేమియొనర్తువొ ? కులభేదంబుడిగిపదవిఁగోరు ; కుమారా। 196

కులమతభేదాదులచేఁ।గలఁగెదుమనమేలుబడిని గాంచుట శ్యం
ఖలబద్ధపమఁదుపలవన్।దలఁచుకరణిహాస్యభాజనంబు ; కుమారా। 197

వలువురుగలమనయింటన్।గలవెన్నోకొలఁతలింకఁగదువిస్తృతమై
వెలపెడియేల్పడినఁడవె ! ।వలదేలికమూలి, హానివచ్చుఁ ; గుమారా। 198

ఏలుబడిఁదప్పులుండిన।నోలి వెలింగింపు, ఘూపుఁడొగిఁబాపును, నీ
వాలీలఁజేయకేలిక।పాలనమున్ దిట్టహానివచ్చుఁ ; గుమారా। 199

—* కీర్తి *—

చలములు ప్రాణములు, చలాచలములుధనవిభవదారతనయాదులు, స
చలముసమస్తంబును ని।శ్చలమునుమీకీర్తియొకఁడు జగతిఁ : గుమారా। 200

జనియింతురు మరణింతురు।జనులిదిస్వాభావికంబు, జగమునఁగీర్తిన్
వినిచినవాఁడేశాశ్వత।తనుఁడైమృతజీవిగాఁగఁదలరుఁ ; గుమారా॥ 201

—* మఱికొన్నినీతులు. *—

తగుపకరణంబులు లే।కాగినేఘన కార్యమేనినొనరుపఁదరమే ?
తగనీరునివ్వలేకయ।పొగబండినినదుపుబెట్టు పుషమిఁ ? గుమారా। 202

తనయొవ్వఁదప్పుమన్నజుఁడు।గనుఁగొనలేఁడొరులవలనగాని ; నిజాస్యం
బునుజాచుకొను నెరయింటటి।ఘునుఁదునునద్దంబువలనగాని ? కుమారా॥ 203

...టుంచుఁ గావించిన నేరము పేర్మి నేయఁ జెల్లవ గూడుఁగా ;
...ఁబుట్టినదని గాఁడ్డమున నఁబకయున్నఁ గీడు డాయుఁ; కుమారా॥ 204

...రులు మర్గ్గము నన్నే । కడు మెత్తుకు గుణము కింతగై కొన, కీఁకల్
...డగన వలలంగ మువిడి । వడిగొని ప్రందున్న కడ వెఁప్రాలుఁ ; కుమారా. 205

...తము ననీ చూడ దయ్యెఁగా । ఘనగుణము ననరుఁడు కీర్తిగాంచును ; వృకసం
...తంబ యొయ్యడు గస్తూరి । కన దెఱగల్కిట్ట్రిఁ దావి కరవఁ ? కుమారా॥ 206

...బాండ యొయ్యను మనుజుఁడు । వెలయఁడు గుణహీనుఁడైన ; విమలాద్రులపైఁ
గలిగియు విర్ఘరతోయము । మలినంబై మాన్యమగును మహిని ; కుమారా। 207

కలరూపెఱుఁగక మూర్ఖుఁ । డిల భ్రాంతిని లాగ్గి వాని కిరవౌ, దివ్వెఁగా
బిలకించి మిడుత నిప్పని । యలుకక వెసవచ్చి త్రెళ్లునట్లు ; కుమారా। 208

తనకలిమిఁ బడగ నుఱకనుఁడు । తనముఱుఁ గుఁగా జేరనేని దన విరుల గుణం
భావనఁ గలిగించు ; నీటికిఁ । దనరింప జ పాలు తెలుపుఁ దనముఁ ? కుమారా॥ 209

పెదతుల యావన ధనముఁగా । బవిలించుచు, విద్యఁ జేఁటి, బ్రదికెదు తెఱఁగుఁగా
బాదికొని, ఘువలఁబరిగా య పమందితుడును మతులఁ బడయు; కుమారా. 210

విరమఁడు నవక విత్తావృత । కరిమముత్తను వెన్నఁ డేవి గానంగలఁడే ?
కురుచిరములతుజ సారథి । సరసతఖరమెట్లు తెలియఁగాలుఁ కుమారా॥ 211

వినయానయాదిగుణాద । క్షనరువఁగఁ " కుమారనీతిరత్నావళి " న
య్యనకోటపార్థసారథి । పానరించె భవద్ధితైకబుద్ధిఁ కుమారా. 212



ప్రకటన.

		రూ.	అ.	పై.
[illegible]	For the lads in the Lower Classes	0	0	[illegible]
[illegible]	For the boys in the Secondary classes and youths in general	0	1	6
[illegible]	... ...	0	0	6
[illegible]	([illegible]) [illegible] ...	1	0	[illegible]

అచ్చులోనున్న గ్రంథములు.

[illegible]	0	4	0
[illegible] ఆదిపర్వము	0	10	[illegible]
,, ,, సభాపర్వము	0	6	0
,, ,, ఉద్యోగపర్వము	0	8	0

Can be had of the author.

I. PARTHASARATHY CHETTY,
Retd. Hosp. Asst., Nellore.

[illegible] ([illegible]) with opinions of the Press and Pandits	1	0	0
[illegible] B. A. Text for 1912	1	0	0
[illegible] ([illegible]) ...	0	8	0
[illegible] A Treatise on Theory and Practice of Music	0	8	0
[illegible]	0	0	6

Can be had of the author.

BETHAPUDI BHAGAVANTHA ROW,
Near Theatre Hall, Bezwada.

10361